# Maa Jeevana Sardakyam

Singer: Vijaya Vipanchi

---

## TELUGU

మా జీవన సార్థక్యం మాతృదేశ నిర్మాణం
తనువు మనసు ధనము శక్తి తల్లికే సమర్పణం || మా జీవన ||

దేశభక్త దేశరత్న దేశోద్ధారక బిరుదులు
ఆశించం లేశమైన అలసులమై నిదురించం
మాతృదేశ ప్రాభవమే మనసారగ కోరుతాం
కర్మమయము జీవనమై క్షణక్షణం గడుపుతాం || మా జీవన ||

జాతిని నీరసపరిచే దుర్నీతిని తొలగిస్తాం
మతముల మాటున దాగిన దుర్మార్గం వెలివేస్తాం
పెడదారిని పడిపోయే బంధుల దారికి తెస్తాం
మమత పంచి సమత పెంచి సమాజాన్ని సేవిస్తాం || మా జీవన ||

ధర్మరహిత రాజ్యశక్తి దౌష్ట్యాలను అరికడతాం
స్వార్థకీటకాల పీడ శాశ్వతంగ వదిలిస్తాం
దారిద్ర్యం అజ్ఞానం దమన కాండలకు నలిగీ
జీర్ణమైన దేశానికి పూర్ణ జీవనము నిస్తాం || మా జీవన ||

విధర్మాల వేరు పురుగు విజాతీయ విష వలయం
కుహనా మేధావులోసగు కూట నీతి గరళం
అణగిపోవ వర్షిస్తాం అనురాగపుజల్లు
దాహశాంతి కందిస్తాం ధర్మజ్ఞాన జలాలు || మా జీవన ||

Generated by Vijayavipanchi